# విశ్వాస హీనులు

ఇసుకపల్లి దక్షిణామూర్తి

చెరువుకుగండి పడ్డది. పోలయ్య దూరాన్నుంచే చూశాడు. ఒక్క వురుకులో పరుగెత్తుకుంటూ దాని దగ్గరకు వచ్చేశాడు.

అతని కళ్ల ఎదుటే నాలుగు నిలువుల ఎత్తున్న చెరువుకట్ట చీలిపోవటం కనిపించింది. భూదేవి చీల్చుకు పోయినట్లు అనిపించింది. ఆకాశంలో కర్రపెట్టి చెరువు కట్టను బాదాడు. తనతో వస్తున్న కుక్క వూరికే అరుస్తోంది.

తనొక్కడూ ఏమయినా చెయ్యగలడేమోనని ప్రయత్నం చేశాడు. నిలువునా చీలుకు పోతున్న కట్ట గండికడ్డంపడి పొలికేకలు పెట్టాడు. కుక్క కొంతదూరందాకా పోయి అరిచి వచ్చింది.

* * *

అక్కడినుంచి మాలపల్లి మూడు ఫర్లాంగుల దూరంలో వుంది. మాట అందే దూరం గాదు. పోలయ్య నోటిదగ్గర రెండుచేతులూ పెట్టుకుని 'ఓ లయ్యో' అంటూ బిగ్గరగా అరిచాడు. నాలుగు పక్కలనుంచి తన మాట తననే పలకరించింది. కాలు కాలిన పిల్లిలా, కుక్క అతనిచుట్టూ తిరుగుతోంది. ఒక్కొక్కసారి పది అడుగులు వూరివైపు వెళ్లి అరిచి అరిచి తిరిగి వస్తోంది.

గండి పెద్దదవుతోంది. పోలయ్య శరీరం చీలికలో సరిపోవటంలేదు. నీరు చిమకటం మొదలయింది. ఒక్కసారిగా అతని కుడిచేతి పక్కనుంచి నీటి ప్రవాహం వురకలు వేసింది. పరిస్థితి విషమించిం దనుకున్నాడు పోలయ్య. చేతిలో కర్ర దూరంగా విసిరేశాడు. దాన్ని చూసుకుంటూ కుక్క పరుగెత్తింది. పోలయ్య అదును చూచుకుని పైకిలేచాడు.

గండిలోనుంచి నీటి ప్రవాహం ఎర పైకి వురుకుతున్న నాగు పాములా బుసలు కొట్టుకుంటూ చరచరా పోలయ్య వైపు దుముక్కుంటూ వస్తోంది. పోలయ్యలో విచక్షణా జ్ఞానం నశించింది. ఏం చెయ్యగలడో తోచలేదు. నీటి ప్రవాహంనుంచి తప్పించుకోవటమే అతని మొట్టమొదటి కార్యక్రమంగా తోచింది. పిచ్చివాడిలా పరుగెయ్యబోయాడు. నాలుగు నిలువుల ఎత్తున నీరు వక్కవళంగా మీద కురికింది.

వెన్నుమీద బలంగా గుద్దినట్లయింది పోలయ్యకు. చేతులో కర్రగూడాలేదు. అటూయిటూ చూశాడు. తన కుక్క కర్రలాక్కుని తనవైపే వస్తోంది. ప్రాణం లేచివచ్చినట్లయింది. కర్ర అందుకున్నాడు. కుక్క బొంయిమంది. నీటి ప్రవాహం యిద్దరినీ కొట్టేసింది.

* * *

కుక్క సంగతి తను చూడనే లేకపోతున్నాడు. తనెళ్లి ఒకతాటిచెట్టుకు కొట్టుకున్నాడు. ఆలస్యం చెయ్యకుండా వెంటనే బోదెను వాటేసుకున్నాడు. నీటి ప్రవాహం తననీ, చెట్టునూ బలంగా అదిమిపెడుతూ పోతోంది. తనచేతిలో కర్ర పట్టు తప్పిపోయింది. దానివంకనే చూస్తు

కథానిక

న్నాడు. అది కాస్తా పోయి ఎదురుగా దగ్గరలో వున్న తుమ్మచెట్టులో యిరుక్కు పోయింది. తను ఏమాత్రం తాటిచెట్టును పట్టు వదిలినా క్రమాదిరిగా తనూ తుమ్మచెట్టు వైపుకుపోయి దానికి ఢీ కొట్టుకోవలసి వస్తుంది. ఆ వేగానికి తల పగిలిపోవలసి వస్తుంది. పిచ్చివాడిలా కేకలు వేస్తున్నాడు. నీళ్లు తన మెడ ఎత్తున పొంగులు వేస్తున్నాయి.

పట్టు వదలకుండానే పెద్దపెద్ద కేకలువేస్తూ నాలుగుపక్కలా కలయచూశాడు. తనవైపుకే మునుగుతూ తేలుతూ వస్తున్న నల్లటి ఆకారాన్ని తన కుక్కగా ఒక క్షణంలో గుర్తించ గలిగాడు. అది తనవైపే కొట్టుకు వస్తోంది. పోలయ్యకి ఆశ జనించింది, తనతోపాటు వచ్చిన జీవిని కలుసుకోగలిగాను గదా అని. అతను ఏమాత్రం పట్టువదిలినా ఆ వేగానికి తుమ్మచెట్టుకు పోయి కొట్టుకోవలసిందే! ప్రాణాలన్నీ బిగపట్టుకొని వస్తున్న కుక్కవైపు చూశాడు.

కుక్క మునుగుతోంది, తేలుతోంది. జంతువులకి చాలావరకు సహజంగా ఈదటం వచ్చినా, ఈ ప్రవాహ వేగానికి తట్టుకోలేకపోతోంది కుక్క. అది మునిగినప్పుడల్లా భగవండిని స్మరించుకొంటూ తాటి బోదెను గట్టిగా కరిచి పట్టుకొంటున్నాడు పోలయ్య. కుక్క ఘల్లీ నీటిపైకి రాగానే అతనిలో ఏదో ఆశ చిగిర్చి శోభిస్తోంది. అది వచ్చే రేఖ చూస్తే తనకు అది దగ్గరగానే కొట్టుకుని పోవలసి వస్తుంది. తనలోని చైతన్యాన్నంతటినీ కూడ గట్టుకుని అతి శ్రద్ధగా అవలోకిస్తున్నాడు.

♦ ♦ ♦

అతను ఆలోచించే సమయంలో కుక్క రానే వచ్చింది. పోలయ్యకు తాటిచెట్టును వట్టు విడవటానికి ప్రాణం ఒప్పలేదు. పట్టు సడలినట్లయితే జరగబోయే పరిణామాన్ని అతను బాగానే వూహించుకున్నాడు. ఒక చేతితో గట్టిగా చెట్టును వాటేసుకుని కుడిచేత్తో కుక్కను పట్టుకోబోయాడు. కుక్క తనను గుర్తుపట్టింది. పెద్దగా మొరుగుతూ తన వైపు రావటానికి విశ్వప్రయత్నం చేసింది. విధి దాన్ని పక్కకు నెట్టుకు పోతోంది. తుది ప్రయత్నంగా రెండు కాళ్ళతో చెట్టును పట్టుకుని కుక్కమీదికి రెండు చేతులతోనూ వురికాడు. అప్పటికే కుక్క శరీరం అతని చేతులు దాటిపోయింది. దాని తోక మాత్రం చేతికి చిక్కింది. గట్టిగా పట్టుకుని తనవైపు గుంజుకోవటానికి ప్రయత్నం చేశాడు. తోక నలిగిపోయి ప్రవాహంలో పడిపోలేక, ఎదురు ఈదలేక కుక్క పెద్దపెట్టున ఏడుస్తోంది. పోలయ్య ఆ బాధ చూడలేక విడిచిన కన్నీరు, ప్రవాహంలో కలిసిపోయింది. కుక్కను రక్షించలేకపోయినా తన ప్రాణానికి ముప్పు రాకుండా వుండాలనిపించింది. తోకవదిలేశాడు. కుక్కకి స్వేచ్ఛ లభించింది. ప్రవాహంతో కొట్టుకుపోయి తుమ్మచెట్టుకు కొట్టుకుంది.

పోలయ్య తెగించి పోరాడుతున్నాడు. తిరిగి తన చేతులు చెట్టును పట్టుకోలేకపోతున్నాయి. ప్రవాహం తన్ను తోసేస్తోంది. కాళ్లు బలంగా చెట్టును పట్టుకునే వున్నాయి. కాళ్ళన్నీ బాగా గీరుకుపోయినాయి. విపరీతంగా మంటలు పుడుతున్నాయి.

♦ ♦ ♦

కట్టలో కలుగులో వుండేది కాబోలు, ఒక త్రాచు కొట్టుకువచ్చింది. తనను చూచే బుసలు కొట్టుకుంటోంది. తాటిచెట్టుకు వచ్చి కొట్టుకోగానే గట్టిగా పట్టుకుంది. తలనుంచి పది అంగుళాల మేర వరకు తాటి బోదెను పట్టుకున్నా తోక భాగమంతా ప్రవాహ వేగానికి నీటిపైన తుమ్మచెట్టు వైపుకు బలంగా గుంజబడుతోంది.

పోలయ్యకు దాన్ని చూచేటప్పటికి ప్రాణం లేచివచ్చినట్లయింది. పాముతోకను గట్టిగా పట్టుకుని చెట్టువైపుకు తన చేతులుచేర్చే గట్టి ప్రయత్నం చేశాడు. తనవలన ఒకప్రాణి రక్షించబడితే పుణ్యం అనుకుందేమో, నాగుపాము. వులకలేదు, బుస కొట్టలేదు, తోక కదిలించలేదు. పోలయ్యకు తాటిచెట్టు చిక్కింది. గట్టిగా పట్టుకున్నాడు. తను పట్టుకున్నది తాచు తోక అని ముందుగా తెలిసేవున్నా, దాని గురించిన భయం నీటిభయంనుంచి తప్పించుకున్న తర్వాతగాని తెలియలేదు. తోక వది

(తరువాయి 47-వ పేజీలో)